08ATP27_08ATP27.qxd 27-12-2024 PM 11:33 Page 1



# కమ్యూనిటీ హాల్ కు భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్ కాలవ



కమ్యూనిటీ హాల్ కు భూమి పూజచేస్తున్న ప్రభుత్వ విప్ కాలవ.

**రాయదుర్గం, డిసెంబర్ 27 ప్రభాతవార్త:**

పట్టణంలోని శాంతినగర్ లో ఉన్న శ్రీ చౌడేశ్వరీ దేవి కమ్యూనిటీ హాల్ ఫస్ట్ ఫ్లోర్‌కు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు శుక్రవారం భూమిపూజ చేశారు. ముందుగా శ్రీ చౌడేశ్వరీ దేవికి కాలవ ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా తొగటవీర క్షత్రియ సంఘం కమ్యూనిటీ హాల్ కి రూ.10 లక్షలు కేటాయించినందుకు తొగటవీర క్షత్రియ సంఘం వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తొగటవీర క్షత్రియ సంఘం మరియు 10వ వార్డు కౌన్సిలర్ గుద్దిటి లావణ్య లోకేష్, యువజన సంఘం అధ్యక్షుడు జి. లోకేష్, డి.హిరేహాళ్ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, టంకశాల హనుమంతు, గాజుల వెంకటేశులు, పురుషోత్తం తదితర తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# గోరంట్లలో యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభల ప్రచారజాత విజయవంతం



కార్యక్రమంలో యూనియన్ నాయకులు

**గోరంట్ల, డిసెంబర్ 27 పభాతవార్త**

యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభల ప్రచారయాత్ర శనివారం మడకశిర నుండి ప్రారంభమై హిందూపురం మీదుగా సాగుతూ గోరంట్ల ఎంఆర్‌సి వద్ద నిర్వహించనున్న మహాసభలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని, విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యలపై రాష్ట్ర మహాసభలో జరుగు చర్చలో పాల్గొనాలని, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా, కోటేశ్వరప్ప, జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రరెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా గౌరవాధ్యక్షులు భూతన్న పిలుపునిచ్చారు. ఈ స్వర్ణోత్సవాల్లో సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, 117 జిఒ రద్దు చేసి 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలల్లో కొనసాగేలా చూడాలని, 12 పిఆర్‌సి అమలు చేసేలోపు 30 శాతం ఐఆర్ ప్రకటించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు బకాయి పడ్డ ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. యుటిఎఫ్ స్వర్ణోత్సవాల్లో భాగంగా జనవరి 5,6,7,8 తేదీల్లో కాకినాడలో జరిగే స్వర్ణోత్సవ మహాసభలకు ప్రచారజాతలో భాగంగా శనివారం గోరంట్లలో ప్రారంభమైన ప్రచారజాతలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మిరాజా, కోటేశ్వరప్ప, జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రరెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్, గౌరవాధ్యక్షులు కె.భూతన్న, జిల్లా కార్యదర్శులు జిసి నరేష్‌కుమార్, మహాలింగప్ప, గంగాధర్, నరసింహాప్ప, మురళి, క్రిష్టప్ప, చాంద్‌బాష, కృష్ణమూర్తి, నరసింహులు, తదితరులు పాల్గొని స్వర్ణోత్సవ ప్రచార జాతను విజయవంతం చేశారు.

# డాక్టర్ బొమ్మయ్యకురుబ రేవన్నలకు సన్మానం



డాక్టర్స్ విభాగం డాక్టర్ బొమ్మయ్య వాణిజ్య విభాగం కురుబ రేవన్న గౌడ్‌లను సన్మానిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం, డిసెంబర్ 27 ప్రభాతవార్త**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షులుగా డా. బొమ్మయ్య, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు రేవన్న గౌడ్ లను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కళ్యాణదుర్గం కార్యాలయంలో శుక్రవారం అనంతపురం మాజీ పార్లమెంటు సభ్యులు కళ్యాణదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్. తలారి రంగయ్య ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమామహేశ్వర్ నాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రఘునాథ్ రెడ్డి , మాజీ సివిల్ సప్లై డైరెక్టర్ ములకనూరు తిమ్మరాయుడు, బ్రహ్మసముద్రం సీనియర్ నాయకులు కోనాపురం గంగాధర,నారాయణపురం వెంకటేష్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి , కుందుర్పి సుదర్శన్ రెడ్డి,సెట్టూరు ఎమ్మెస్ రాయుడు ,నీలి శంకరప్ప , చందన శివాజీ, నాగలక్ష్మి ,ప్రియాంక, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీ 'పోరుబాట'పై కేసు నమోదు

**-మాజీ ఎమ్మెల్యేతోపాటు మరికొందరిపై కేసు**

**ఉరవకొండ, డిసెంబర్ 27 ప్రభాతవార్త**

వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో జరిగిన 'కరెంటు చార్జీల బాదుడుపై వైఎస్సార్‌సీపీ పోరుబాట' ఆందోళనపై కేసు నమోదు చేసినట్లు యుపీఎస్ సీఐ బి.మహానంది తెలిపారు. అనుమతులు లేకుండా తమ కార్యాలయంవద్దకు వచ్చి ఆందోళనచేసి తమ విధులకు ఆటంకం కలిగించారని విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్ ఇచ్చిన పిర్యాదు మేరకు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డితోపాటు మరో 16 మంది, ఇంకొందరిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగిందని వివరించారు. కాగా రాకపోకలకు అంతరాయం కలిగించి తమను ఇబ్బందులకు గురిచేశారని మోపిడి గ్రామానికి చెందిన గోవిందు అనే వ్యక్తి మరో పిర్యాదు చేశారని దాన్ని పరిశీలించి కేసు నమోదు చేయడం జరుగుతుందని సీఐ వివరించారు.

# విద్యుత్ చార్జీల బాదుడుపై వైకాపా ఆందోళన

- ప్రజలపై పెనుభారాన్ని తగ్గించాలని డిమాండ్
- పెద్దఎత్తున బైకు ర్యాలీ నిర్వహించిన పార్టీ శ్రేణులు
- హాజరైన ఎంఎల్‌సి శివరామిరెడ్డి



వినతిపత్రం అందచేస్తున్న వైకాపా నాయకులు

**గుంతకల్లు, డిసెంబర్ 27 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలపై వైకాపా ఆందోళనబాటపట్టింది. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఆ పార్టీ శ్రేణులు బీరప్పసర్కిల్ నుండి విద్యుత్ కార్యాలయం వరకు పెద్దఎత్తున బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌సి శివరామిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలను పెంచబోమన్న చంద్రబాబు అధికారంలోకి రాగానే ట్రూ ఆప్ చార్జీల పేరుతో విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై పెనుభారం మోపిందన్నారు. ఇప్పటికే 6 వేల కోట్లు పెంచారని జనవరి నెల నుండి మరో 9,400 కోట్లు వినియోగదారులపై భారం మోపేందుకు సిద్ధమయ్యారన్నారు. పెరిగిన నిత్యావసరాలతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే విద్యుత్ చార్జీలు పెంచడంతో బిల్లులు కట్టలేక ప్రజలు అవస్తలు పడుతున్నారన్నారు. ఎస్‌సి, ఎస్‌టి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించేవారని కూటమి పాలనలో వారికి ఉచిత కరెంట్‌ను ఎత్తి వేయడం దారుణమన్నారు. ప్రజల అవస్తలను ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తించి పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ భవాని, వైస్‌చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్, నాయకులు చిన్నబాబు, మాజీ మున్సిపల్‌చైర్మన్ జింకల రామాంజినేయులు, పార్టీ పట్టణాధ్యక్షులు సుంకప్ప, గుత్తి, గుంతకల్లు, పామిడి వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# కార్మికులపై కమీషనర్ నిర్లక్ష్యదోరణి మారాలి

- సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమ కార్యాచరణ
- కమీషనర్ చాంబర్‌కు వినతిపత్రం అందజేత



మున్సిపల్ కార్యాలయంలో ఆందోళన చేస్తున్న కార్మికులు

**గుంతకల్లు, డిసెంబర్ 27 ప్రభాతవార్త**

పారిశుద్ధ్య కార్మికులపై మున్సిపల్‌కమీషనర్ నయీంఅహమ్మద్ నిర్లక్ష్యదోరణి వీడాలని కార్మిక సంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం కార్యాలయంలోకి చొచ్చుకెళ్లి కమీషనర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు వీరభద్రస్వామి, బి.శ్రీనివాసులు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా కార్మికుల సమస్యలు పరిష్కారం కావడంలేదన్నారు. రెగ్యులర్ కార్మికుల డిఎ అరియర్స్ కొన్నేళ్లుగా సస్పెండ్ అకౌంట్‌లో వుందని అధికారులు దానికి సరైన పరిష్కారం చూపకపోవడంతో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. 42 మంది డైలీవేజ్ కార్మికులకు కనీసవేతనం అమలు చేసి పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే 11 నెలలుగా పెండింగ్‌లో వున్న క్లాప్ డ్రైవర్లకు వేతనాలను వెంటనే చెల్లించాలన్నారు. రెగ్యులర్ కార్మికులకు గత రెండేళ్లుగా పెండింగ్‌లో వున్న యూనిఫాం, సబ్బులు, చీరలు, పాదరక్షలు అందచేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో నరసయ్య, కొండయ్య, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉరవకొండ టౌన్ బ్యాంకులో సజావుగా వస్తువుల వేలం

-వేలంలో అమ్ముడుపోయిన గాద్రేజ్ అల్మెరాలు, ఐరన్ సేఫ్‌లు -దగ్గరుండి వేలం జరిపిన డీసీఓ, బ్యాంక్ లిక్విడేటర్ అరుణకుమారి -మిగిలిన వస్తువులకు మరోకమారు వేలం నిర్వహిస్తామని వెల్లడి



వేలం నిర్వహిస్తున్న జిల్లా కో ఆపరేటివ్ అధికారి అరుణ కుమారి బృందం

**ఉరవకొండ, డిసెంబర్ 27 ప్రభాతవార్త**

ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకులో వివిధ వస్తువుల విక్రయానికి శుక్రవారం జరిగిన బహిరంగ వేలాలు సజావుగా కొనసాగాయి. ఈ నెల 21న వేలాలు జరగాల్సి ఉండగా తమకు డబ్బులు చెల్లించకుండా వేలం వేయడానికి వీలులేదని డిపాజిటర్ల ఆందోళనతో వేలంలో పాల్గొనేందుకు పాటదారులు మొగ్గు చూపని కారణంగా వేలం వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే జిల్లా సహకార అధికారిణి, బ్యాంకు లిక్విడేటర్ అరుణకుమారి ఆధ్వర్యంలో వేలం జరుగగా బ్యాంకులోని రెండు పెద్ద గాద్రేజ్ అల్మెరాలు 78,000 రూపాయలకు, రెండు ఐరన్ సేఫ్‌లు 41,000 రూపాయలకు అమ్ముడుపోయాయి. అమ్ముడుపోని దాదాపు 4.5 లక్షల రూపాయలు విలువైన వస్తువులను మరొకమారు వేలం నిర్వహించి విక్రయించడం జరుగుతుందని డీసీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌సీఓ ప్రభాకర్‌రెడ్డి, గుత్తి ఎస్‌డీఎల్‌ఓ శ్రీనివాసులు, రికార్డు అసిస్టెంట్ బాబాఫకృద్దీన్, బ్యాంకు సీఈఓ వేదమూర్తి, పాటదారులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో చొచ్చుకుపోతున్న బిజెపి



మంత్రి సమక్షంలో చేరిన పార్టీ నాయకులు

**తాడిమర్రి, డిసెంబర్ 27 ప్రభాతవార్త**

తాడిమర్రి మండలం చిల్లవారిపల్లి గ్రామానికి చెందిన కొంత మంది నాయకులు శుక్రవారం మంత్రి సత్యకుమార్ ఆధ్వర్యంలో బిజెపిలోకి చేరారు. చిల్లవారిపల్లి గ్రమానికి చెందిన జి.నారాయణరెడ్డి, బాలరెడ్డి, సోమిరెడ్డి, ఓబిరెడ్డి, మంజునాథ్‌రెడ్డి, శివరామిరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, చిన్నఓబిరెడ్డి తదితరులు తమ కుటుంబంతో సహా బీజేపీలోకి చేరారు. వీరికి మంత్రి సత్యకుమార్ తన పార్టీ కార్యాలయంలో కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిజెపికి అతి పెద్ద ప్రాధాన్యతను సంతరించుకున్నట్లు సత్యకుమార్ పేర్కొన్నారు. నారాయణరెడ్డి ఆధ్వర ్యంలో ధర్మవరం నియోజకవర్గంలో ప్రజల సంక్షేమానికి తన సర్వ సాధారణ కృషిని సమర్పిస్తానని పేర్కొన్నారు. ఈ చేరికకు తాడిమర్రి మండలంలో గ్రామాల్లో పార్టీ గ్రామస్థాయిలో సైతం బలపడుతోందని మంత్రి కార్యాలయం ఈ సందర్భంగా పేర్కొంది.

# విద్యార్థులకు పరీక్షల ప్రణాళికలపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ

**అగళి, డిసెంబర్ 27 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఇనగలూరు ఉన్నత పాఠశాలను ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులతో పరీక్షలు దగ్గర పడుతున్నందున 100 రోజులపాటు ప్రణాళిక బద్ధంగా చదివించాలని ప్రత్యేక ఉద్దేశ ్యంతో అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ ఉపాధ్యాయులు మల్లేష్, టీచర్ భవాని ఉన్నారు.

# బిజెపి మాజీ మండల కన్వీనర్‌పై అధికార పార్టీ నాయకులు దాడి

**కందూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త**



ఆసుపత్రిలోచికిత్స పొందుతున్న చక్రవర్తి

బిజెపి మాజీ మండల కన్వీనర్ చక్రవర్తిపై అధికార పార్టీ నాయకులు దాడి చేసినట్లు శుక్రవారం బాధితుడి తల్లి మీడియాకు తెలిపారు. బాధితుడు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు నూతనంగా నిర్మాణం చేపడుతున్న రోడ్లకు డ్రైనేజీ కాలువలను అనుసంధానం చేయకుండా, పాత ఐడీల పేరుతో రోడ్ల నిరార్మణం చే ప డ ు తు ్ న్నా ర ని ప్రశ్నించినందుకు ఇంటి వద్ద ఉన్న తమ కొడుకుని ఈడ్చుకుంటూ పురవీధుల గుండా తమ క ఒడుకుని తన్నుకుంటూ వెళ్లారని తల్లి కన్నీటి పర్యంతమయ్యారు. ఘటన జరిగిన వెంటనే అతన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. కొడుకుపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆమె పోలీసులను కోరారు. 100 డయల్ ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపడుతున్నారు.

# ఘనంగా హరీష్‌బాబు జన్మదిన వేడుకలు



కేక్‌ను కట్ చేస్తున్న దృశ్యం

**ధర్మవరం రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త**

పట్టణంలో కళాజ్యోతి సర్కిల్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి ఆధ్వర్యంలో మంత్రి సత్యకు మార్ యాదవ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరిష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బిజెపి నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహజంచిన ఈ వేడకలు, స్వచ్ఛంద సేవలు, సామాజిక సేవల్లో హరీష్‌బాబుకి ఉన్న కృషిని గుర్తించి కార్యక్రమంగా జరిగింది. అనంతరం, సభలో మాట్లాడిన బిజెపి నాయకులు, హరీష్‌బాబు నాయకత్వంలోని సేవలు, పార్టీ పటిష్టత కోసం ఆయన చేసిన కృషి గురించి వివరించారు. ఈ సందర్భంగా, జయహో, భారతీయ జనతా పార్టీ జెండాను ఎగురవేసి, ప్రజల కోసం మరిన్ని సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని నాయకులు తెలిపారు. ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని వేడుకలను విజయవంతంగా కొనసాగించారు.



కేక్‌ను తినిపిస్తున్న దృశ్యం

# గొలుసు దొంగను అరెస్ట్ చేసిన ధర్మవరం పోలీసులు

**వివరాలు తెలిపిన డిఎస్పి శ్రీనివాసులు**



వివరాలు వెల్లడిస్తున్న దృశ్యం

**ధర్మవరం, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

ధర్మవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కళాజ్యోతి సర్కిల్, అంజుమాన్ సర్కిల్ ప్రాంతాలలో మహిళలకు మాయమాటలు చెప్పి వారి వద్ద బంగారు గొలుసు, బంగారం కమ్మలు దొంగలించిన దొంగ సాకే నారాయణను ధర్మవరం మూతోపటం పోలీసులు అరెస్టు చేశారు ముద్దాయి నారాయణ పట్టణానికి వచ్చే అమాయక మహిళలకు మాయమాటలు చెప్పి తరచూ దొంగతనాలకు పాల్పడుతుందేవాడని పక్క సమాచారంతో నిందితుడిని కేతిరెడ్డి కాలనీ వద్ద అదుపులోకి తీసుకోవడం జరిగిందని డిఎస్పి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విలేకరులతో పలు విషయాలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రామగిరి మండలం నసనకోటకు చెందిన సాకే నారాయణ, ప్రస్తుతం ధర్మవరం లోని కేతిరెడ్డి కాలనీలో నివాసం ఉంటున్నాడని. మహిళలకు మాయమాటలు చెప్పి వారి వద్ద ఉన్న బంగారు గొలుసులను దొంగలించడం, తాళం వేసిన ఇళ్లపై దృష్టి పెట్టి దొంగతనాలు చేయడం సాకే నారాయణకు అలవాటుగా మారిందని తెలిపారు. అంతేకాకుండా లక్ష్మీ చెన్నకేశవపురంలో రాత్రి సమయాలలో ఇంటి తాళాన్ని పగలగొట్టి ఇంటిలో ఉన్న బంగారు వస్తువులను దొంగలించడం జరిగిందని తెలిపారు. సాకే నారాయణ ను శుక్రవారం ఉదయం ఎర్రగుంట సర్కిల్ వద్ద వన్టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్ ఎస్ఐ గోపి కుమార్ స్టేషన్ సిబ్బంది అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ముద్దాయి నుండి రెండు జతల బంగారు కమ్మలు సాదా కమ్మలు ఒక బంగారు చైన్లు రెండు, మొత్తం స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ నాగేంద్రప్రసాద్ ,ఎస్సై గోపి కుమార్, స్టేషన్ సిబ్బందిని అభినందించారు.

# గొడవలకు దూరంగా ఉండండి...!

- సైబర్ క్రైమ్ పై గ్రామ ప్రజలకు అవగాహన
- సమస్యలు ఉంటే మా దృష్టికి తెలపండి...!



గ్రామంలో గ్రామస్తులతో గ్రామసభ నిర్వహిస్తున్న ఎస్ఐ శ్రీనివాసులు

**ధర్మవరం రూరల్ డిసెంబర్ 27 ప్రభాతవార్త**



మల్కాపురం గ్రామంలో పల్లె నిద్ర చేస్తున్న ఎస్ఐ శ్రీనివాసులు

గొడవలకు దూరంగా ఉండి ప్రశాంతంగా జీవించాలని మలకాపురం గ్రామ ప్రజలకు ధర్మవరం గ్రామీణ పోలీసులు అవగాహన కల్పించారు. శుక్రవారం మలకాపురం ఏర్పాటు చేసిన గ్రామ సభ లో గ్రామీణ ఎస్ఐ. శ్రీనివాసులు మాట్లాడు తూ... గొడవలకు దూరంగా ఉండాలని, ఏదైనా సమస్యలు ఉంటే అట్టి సమాచారాన్ని మా దృష్టికి తీసుకురావాలని పేకాటకు, పద్యానికి, దూరంగా ఉండాలని, వాటికి బానిస కాకూడదని అంతేకాకుండా సైబర్ క్రైమ్ పైన అవగాహన పెంచుకోవాలని అత్యవసర సమయంలో 100 ఫోన్ చేసి సమస్యలు పోలీసులకు తెలియపరచి సమస్యలను పరిష్కరించుకునే దిశలో ప్రజలు ప్రశాంత జీవితం గడిపేలా ముందుకు సాగాలని గ్రామీణ ఎస్ఐ శ్రీనివాసులు గ్రామ ప్రజలకు తెలుపుతూ గ్రామంలో పల్లెనిద్ర చేయడం జరిగింది.

# ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసినజిల్లా కలెక్టర్ టీ.ఎస్ చేతన్



ఈవీఎం యంత్రాలను గోడౌన్ తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ చేతన్...



**ధర్మవరం రూరల్ డిసెంబర్ 27 ప్రభాతవార్త**

ధర్మవరం పట్టణంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ఉన్న ఈవీఎం యంత్రాలు, వివిప్యాట్ భద్రపరిచిన గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ శుక్రవారం తనిఖీ చేశారు. గోడౌన్‌కు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు పర్యవేక్షణ రిజిష్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఎప్పటి కప్పుడు ఈవీఎం, వీవీప్యాట్ గోడౌన్లను క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు ఈవీఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ తనిఖీ జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఆర్డీవో మహేష్, తాహాశీల్దార్ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ వైసీపీ శ్రేణులు ధర్నా

పుట్టపర్తి టౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త


ధర్నా చేస్తున్న వైసీపీ శ్రేణులు

పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాల్సిందే అంటూ వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. శుక్రవారం మాజీ శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ కార్యాలయం నుంచి విద్యుత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి గోరంట్లమాధవ్ పాల్గొన్నారు. వర్షం కురుస్తున్న లెక్కచేయకుండా పెద్ద ఎత్తున వైసిపి శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతూ నినాదాలుఇచ్చారు. ఈ సందర్భంగా దుద్దుకుంట మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబు విద్యుత్ ఛార్జీలు పెంచమని, అవసరమైతే తగ్గిస్తామని చెప్పడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చి కూటమి ప్రభుత్వం ఆరు నెలల్లోనే 15485 కోట్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ కరెంటు బిల్లునే కాదు దిమ్మెలను ముట్టుకున్న షాక్ కొడుతున్నాయని విమర్శించారు. రైతు భరోసా అన్నారు, నిరుద్యోగ భృతి అన్నారు, అమ్మకు వందనం అన్నారు, ఆ హామీలు ఏమయ్యా అని మంది పడ్డారు. వెంటనే విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యుత్ శాఖ ఎస్ ఈ సురేంద్రబాబు కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కన్వీనర్లు నరసారెడ్డి, రంగారెడ్డి, చైర్మన్ ఓబులపతి, ఎంపీపీ ఏవి రమణారెడ్డి, జడ్పిటిసి లక్ష్మీనరసమ్మ, నాయకులు ఆవుటాల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. పిటిపి టౌన్ 1. ధర్నా చేస్తున్న వైసీపీ శ్రేణులు

# నేటి నుంచి ఉపాధిహామీ పథకంపై సామాజిక తనిఖీ

రామగిరి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండలంలో 2023-24 సంవత్సరంలో జరిగిన ఉపాధిహామీ పనులపై శనివారం నుంచి నిర్వహించడం జరుగుతుందని ఏపిఓ సూర్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఆర్‌పి చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించడం జరుగుతాయని అందుకు సంబంధించి ఉపాధి హామీపనులు జరిగిన శాఖల నుంచి రికార్డులను ఎంపిడిఓ కార్యాలయంలోని సోషియల్ ఆడిట్ బృందానికి అందజేయాలని ఆయన కోరారు.

# రామగిరి ఎంపిడిఓగా చంద్రమౌళి బాధ్యతల స్వీకరణ

రామగిరి, డిసెంబర్ 27 ప్రభాతవార్త


ఎంపిడిఓగా బాధ్యతలు చేపడుతున్న చంద్రమౌళి

రామగిరి మండల ఎంపిడిఓగా చంద్రమౌళి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ఆజాద్ డిప్యూటేషన్‌పై బొమ్మనహాళ్‌కు బదిలీ అయ్యారు. కణేకల్ ఈఓఆర్‌డిగా పని చేస్తున్న చంద్రమౌళికి ఎఫ్‌ఏసి ఇన్‌చార్జ్‌గా రామగిరికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నిశాఖల సమన్వయంతో కలుపుకుని ముందుకు వెళ్తానని, ప్రజాప్రతినిధుల సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తారన్నారు.

# సిమెంట్ రోడ్లతో గ్రామాలకు మహర్ధశ

అగళి, డిసెంబర్ 27 ప్రభాతవార్త


సిమెంట్ రోడ్డు వేస్తున్న దృశ్యం

గ్రామాల్లో అద్వానంగా ఉన్న రోడ్ల స్థానంలో సిమెంట్‌రోడ్లు నిర్మిస్తున్నందున గ్రామాలకు మహర్ధశ వచ్చింది. అగళి మండలంలోని 13 పంచాయితీలకుగాను 3 కోట్ల విలువైన రూపాయలను ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి సహకారంతో రోడ్లను మంజూరుచేశారు. గ్రామాల్లో మురికిమయంగా, చిత్తడిమయంగా ఉన్న రోడ్ల స్థానంలో సిమెంట్ రో డ్లు వేస్తుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేపల్లి ఆంజినేయస్వామి, మల్లికార్జున స్వామి దేవాలయం సమీపంలో 10 లక్షల విలువైన రోడ్డు పనులను శుక్రవారం సిమెంట్ రోడ్డును వేశారు. ఈ పనులను జడ్పిటిసి ఉమేష్‌తోపాటు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు శ్రీనివాస్, సర్పంచు లక్ష్మమ్మ, లింగరాజు, నాయకులు మంజునాథ్, కామరాజు, రాజన్న, తిప్పేస్వామి, ప్రకాష్ తదితరులు హాజరయ్యారు.

# ఈనెల 31న ఎస్సీ కుల గణన పై సోషల్ ఆడిట్

## వచ్చేనెల 6 వరకు క్షేత్రస్థాయిలో పరిశీలన, 10న తుది కుల గణన వివరాలను వెల్లడి

కొతచెరువు డిసెంబర్ 27 ప్రభాతవార్త


డిఎస్‌డబ్ల్యుఓ ఐ. శివ రంగ ప్రసాద్

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు డిసెంబర్ 31వ తేదీన శ్రీ సత్య సాయి జిల్లా లో ఎస్సీ కుల గణన పై సోషల్ ఆడిట్ నిర్వహించడం జరుగుతుందని ఎస్సీ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఐ శివ రంగ ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు ఎస్సీ కుల గణన వివరాలను గ్రామ వార్డు సచివాలయాలలో పొందుపరచడం జరిగింది వీటిపై వచ్చే అభ్యంతరాలను జనవరి 6 తేదీ వరకు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు ఎస్సీ కులగనన తుది వివరాలను జనవరి 10వ తేదీన సచివాలయాల్లో ప్రదర్శించబడతాయి కుల గణనపై మూడు దశల్లో తనిఖీలు ఉంటాయి వారి పేరు ఆధార్ నెంబర్ వయసు ఉప కులం తదితర వివరాలను సచివాలయం ప్రదర్శిస్తామన్నారు పౌరుల నుంచి వచ్చిన అభ్యంతరాలను విఆర్ఓ పరిశీలించి ఆర్ ఐ కి నివేదిస్తారు ఆర్ ఐ వీటిని పునః పరిశీలించి తాసిల్దార్ కి రికమెండ్ చేస్తారు అనంతరం తాసిల్దార్ , ఆర్ఐ, వీఆర్వో,ల నివేదికలను పరిశీలించి తుది ఆమోదం పొంది న వాటిని భద్రపరుస్తారు ఈ వివరాల్లో కచ్చితత్వాన్ని పెంపొందించేందుకు సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారుల( ఏఎస్‌డబ్ల్యూఓ )తో 50 మంది వివరాలను ర్యాం డం గా తనిఖీచేయబడును సోషల్‌ఆడిట్‌ను జిల్లాకలెక్టర్, ఆర్డిఓలు పర్యవేక్షిస్తారని జిల్లాసాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఐ శివరంగ ప్రసాద్ తెలిపారు.

# ఈనెల 29 డీఎస్సీ ఎస్జిటి గ్రాండ్ టెస్ట్

## 5 సెంటర్లలో 1800 మంది ఎస్జిటి పరీక్షకి హాజరుకానున్నారు

కొత్తచెరువు డిసెంబర్ 27 ప్రభాతవార్త.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఓదాన్య జన సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 29 న ఆదివారం కొత్తచెరువు మండల కేంద్రంలోని 5 పరీక్ష కేంద్రాల్లో డీఎస్సీ ఎస్జీటీ మెగా గ్రాండ్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు అశోక్ పడపాటి ఓ ప్రకటనలో తెలిపారు ఇప్పటికే ఉమ్మడి అనంతపురం జిల్లాలో 2 వేలు మంది అభ్యర్థులు డీఎస్సీ ఎస్జీటీ పరీక్ష రాయడానికి ఆన్లైన్లో అప్లై చేసుకోవడం జరిగింది 1800 మంది అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకున్నారు ఇంకా హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోని అభ్యర్థులు www.vadanya.org వెబ్సైట్లో డౌన్లోడ్ చేసుకోవాలని వారు సూచించారు పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు పరీక్ష రాయబోయే అభ్యర్థులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# పెంచిన కరెంట్ చార్జీలను వెంటనే తగ్గించాలని

## - వైఎస్ఆర్సిపి డిమాండ్..!

మడకశిర టౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త


విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని విద్యుత్ శాఖ ఏడికు వినతి పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో పోరుబాట నిర్వహించారు .సమన్వయకర్త ఈర లక్కప్ప మాజీ మంత్రి నర్సేగౌడ్ ,మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి , జిల్లా . కార్యనిర్వహక కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి , న్యాయవాది గోవర్ధన్ రెడ్డి , రంగే గౌడ్ ,ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ శుక్రవారం ఉదయం విద్యుత్ డి ఈ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని విద్యుత్ శాఖ అధికారులకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కొనసాగించాలనిడిమాండ్ చేశారు.తక్షణమే గృహ వినియోగదారులపై మోపిన రూ.15,485.36 కోట్ల చార్జీల బాదుడును వెనక్కి తీసుకోవాలన్నారు.ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామి విధంగా చార్జీల పెంపును నిలిపివేయాలనికోరారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ పిలుపు మేరకు విధ్యత్ చార్జీల బాదుడుపై పోరుబాట కార్యక్రమంను నిర్వహించమన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహమూర్తి, జడ్పిటిసి సారక్క నరసింహమూర్తి , శ్రీరాములు, వైస్ ఎంపీపీ నర్సింహమూర్తి , మహిళ నాయకురాలు అంజలి .కౌన్సిలర్లు, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్స్ బాలుర, బాలికల కబడ్డీ జట్లు ఎంపిక

బత్తలపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త


బాలుర కబడ్డీ జట్టుతో జిల్లా సంఘం సభ్యులు


బాలికల కబడ్డీ జట్టుతో జిల్లా సంఘం సభ్యులు

కర్నూలు జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి బాలుర బాలికల కబడ్డీ పోటీలకు ఉమ్మడి జిల్లాల నుండి బాలుర బాలికల కబడ్డీ జట్లను ఎంపిక చేసినట్లు అనంతపురం జిల్లా కబడ్డీ సంఘం వైస్ ప్రెసిడెంట్ సంపత్ కుమార్ ఆచారి, జిల్లా ప్రెసిడెంట్ రామ్ తేజ్ గౌడ్, సెక్రటరీ రాగిరి రామయ్యలు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని ఆర్డిటి క్రీడా ప్రాంగణంలో ఉమ్మడి జిల్లాల జట్లను ఎంపిక చేశారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలనుండి జట్టు ఎంపికకు క్రీడాకారులు హాజరైనట్లు తెలిపారు. బాలుర విభాగంలో 60మంది క్రీడాకారులు, బాలికల విభాగంలో 30 మంది క్రీడాకారులు హాజరైనట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు జనవరి03 నుండి 05 వరకు కర్నూలు పట్టణంలోని కేఈ ఫామ్హౌస్ నందు 50వ మూలపురి రంగారావు మెమోరియల్ రాష్ట్రస్థాయి బాల బాలికలు కబడ్డీ పోటీలలో ఎంపిక చేసిన జిల్లా జట్టు ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅధితిలుగా ఆర్డిటి రీజినల్ డైరెక్టర్ ప్రమీల, ఏటీఎల్ రుక్మాంగద తదితరులు పాల్గొన్నారు. బాలుర జిల్లా కబడ్డీ జట్టులో తరుణ్ కుమార్, ఎర్రిస్వామి, అశోక్, హరిచరణ్, వెంకటప్రసాద్, శ్రీనాథ్, వినోద్,సూర్యకుమార్, దాదాఖలందర్, మహేష్,సలీం, చరణ్లతో పాటు స్టాండ్ బైలుగా యశ్వంత్, మణికుమార్, నరేంద్ర, హజరత్ వలిలను ఎంపిక చేసినట్లు తెలిపారు. బాలికల జిల్లా కబడ్డీ జట్టులో మేజబి, అయేషా, గంగోత్రి,పూజ, సాజిదా, నవ్య, దీక్షిత, వాణిశ్రీ, సాగరిక, నందిని, జ్యోతి, ధరణి, నిఖిల ప్రియ, వాణిశ్రీ, హారిక భారతిలను ఎంపిక చేసినట్లు తెలిపారు.

# పోరుబాటకు తరలివెళ్లిన వైఎస్సార్సీపీ శ్రేణులు

బత్తలపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై కరెంట్ చార్జీల భారాన్ని మోపడాన్ని నిరసిస్తూ వైఎస్సార్సీపీ అధిష్టానం. పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన పోరుబాట నిరసన కార్యక్రమానికి బత్తలపల్లి మండల వైఎస్సార్సీపీ నాయకులు తరలివెళ్లారు. శుక్రవారం ధర్మవరంలో వైఎస్సార్సీపీ చేపట్టిన పోరుబాట నిరసనకు రాష్ట్ర రైతు విభాగం కార్యవర్గసభ్యులు కమతం ఈశ్వరయ్య, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి. మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, ఉపాధ్యక్షులు కోటి సురేష్, సర్పంచులు సానే జయచంద్రారెడ్డి, కంచనగారి రాజశేఖర్రెడ్డి. మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, నాయకులు రాంభూపాల్రెడ్డి, డి.చెర్లోపల్లి క్రిష్ణా, వెంకటరెడ్డి, నరసింహరెడ్డి. అప్పస్వామి, బండి వీరనారప్ప, రాఘవంపల్లి గోపీ, సంజీవు, బండి నాగభూషణ, బోయపాటి సూర్యనారాయణ. వడ్డె వెంకటరాముడు, లింగమయ్య, ఈడిగ కాకప్ప, ఆక్కిం ముసలప్పలతో పాటు పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. ఎన్నికలకు ముందు విద్యుత్ చార్జీలు పెంచబోమని కూటమి నేతలు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు.

# మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

## - సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గంగాధర్

సోమందేపల్లి, డిసెంబరు 27 ప్రభాతవార్త


విలేకరులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు రంగేపల్లి గంగాధర్

ఆర్థికవేత్త, పంచవర్ష ప్రణాళికలో రూపశిల్పి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరనిలోటని, కాంగ్రెస్ పార్టీ పూడ్చు కోలేనిదని సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు రంగేపల్లి గంగాధర్ పేర్కొన్నారు. స్థానిక విలేకరులతో గంగాధర్ మాట్లాడుతూ భారతజాతి ఒక మహోన్నత వ్యక్తిని కోల్పోయిందని, భావితరాలకు మార్గదర్శకులుగా ఆయన చేసిన సేవలు మరవరానివని తెలిపారు. పార్టీలకతీతంగా దేశంలో రాజకీయ పార్టీలన్నీ ఆయన మహోన్నత వ్యక్తిత్వాన్ని కొనియాడుతున్న సందర్భం చూస్తుంటే జాతికి ఆయన చేసిన సేవలు మరువ రానివని, వెలకట్టలేని సంపద అన్నారు. ఒక ఆర్థిక విశ్లేషకుడిగా, రిజర్వ్ బ్యాంకు గవర్నర్గా, విదేశీ వ్యవహారాల సలహాదారునిగా, పీవీ నరసింహారావు మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా, 2004 నుండి 2014 వరకు భారత దేశ ప్రధానిగా చిరస్మరణీయపాలన అందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. నేటి రాజకీయ పాలకులు ఆయన అడుగుజాడల్లో నడిచి ఆదర్శవంతమైన రాజకీయాలు నడపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మాజీ ప్రధానికి ఘన నివాళులు అర్పించిన వారిలో సోమందేపల్లి మాజీ సర్పంచ్ ఎస్ విశ్వనాథ్ రెడ్డి, రాయప్ప, వడ్డే వెంకటేశులు, తదితరులు ఉన్నారు.

# బాదుడే బాదుడు కార్యక్రమంలో వైకాపా నాయకులు

అమరాపురం డిసెంబర్ 27 ప్రభాతవార్త

అమరాపురం మండలం నుండి మడకశిరలో జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ నాయకులు శుక్రవారం తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కెంకెర ఈరన్న, జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి,మండల కన్వీనర్ త్రిలోకనాథ్ తదితరులు పాల్గొన్నారు. తరలి వెళ్తున్న సందర్భంలో వైకాపా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు విద్యుత్ చార్జీలను పెంచడంతో వైఎస్సార్సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బాదుడే బాదుడు కార్యక్రమం ద్వారా నిరసన బాట పట్టినట్లు వారు తెలిపారు.

# సికె పల్లిలో జగన్మోహన్ రెడ్డికి ఘన స్వాగతం

చెన్నేకొత్తపల్లి, డిశంబర్, 27(ప్రభాతవార్త


జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అభివాదం చేస్తున్న దృశ్యం

మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి రోడ్డు మార్గాన బెంగుళూరుకు వెల్తున్న తరుణంలో మార్గ మద్యన రాప్తాడు నియోజకవర్గం, చెన్నె కొత్తపల్లి, జాతీయ రహదారి,కూడలిలో, శుక్రవారం, జగన్మోహన్ రెడ్డికి, పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు మహిళలు, పెద్ద ఎత్తున ఘన స్వాగతం, పలికారు, ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి,, రోడ్డు మార్గాన బెంగళూరుకు వెళుతున్న, పార్టీ శ్రేణులు, పెద్ద ఎత్తున, చెన్నె కొత్తపల్లి జాతీయ రహదారి చేరుకొని, జననేత కోసం ఎదురు చూశారు, హాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాన్వాయ్ చెన్నె కొత్తపల్లికి,చేరుకోగానే ఈసందర్భంలో పార్టీశ్రేణులను నియంత్రించే క్రమం లో, పోలీసులు చాలాఇబ్బందిపడ్డారు అక్కడికొచ్చిన అభిమానులు నాయకులు, సీఎం సీఎం అంటూ నినాదాలు, చేయడంతో, జననేత వైయస్ జగన్మోహన్ రెడ్డి వాహనం నుంచి బయటకు వచ్చి, ప్రజలకు,అభివాదం, చేశారు, ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డితో, సెల్ఫీలు, కోసం, ఏగబడ్డారు, కాన్వాయ్ నుండి సెక్యూరిటీ కిందకు దూకి, ప్రజలు, నియంత్రించేందుకు చర్యలు చేపట్టారు, జగన్ ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందుకు సాగిపోయారు. ఈ కార్యక్రమంలో, మండలకన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్‌ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు, పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి మండల పూజా ఉత్సవాలు

అమరాపురం డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అమరాపురం నందు అయ్యప్ప స్వామి మండల పూజా మహోత్సవ వేడుకలను అయ్యప్ప మాల దీక్ష పూనుకున్న భక్తులు మరియు గురు స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం జరుపుకున్నారు. స్వామి వారి దేవాలయం నందు తెల్లవారుజామున గణపతి పూజ, నవగ్రహ పూజ మరియు హోమాది కార్యక్రమాలను అర్చకులచే నిర్వహించారు. అనంతరం ట్రాక్టర్ ను రంగురంగుల పూలకు అలంకరణ చేసి అందులో అయ్యప్ప స్వామివారి చిత్రపటాన్ని ఉంచి అయ్యప్ప స్వామి మాలాదారులు పట్టణంలో ప్రధాన వీధులకుండా ఊరేగింపు నిర్వహించారు. వాడవాడలా ప్రతి ఇంటి నుండి మహిళలు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి భక్తిగీతాలను పాడుతూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి వారికిపడిపూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దేవాలయం ముందు భాగంలో ఏర్పాటు చేసిన అగ్నిగుండం కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో అయ్యప్ప మాలాదారులు అగ్నిగుండం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించే విచ్చేసిన భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యులు కే ఎన్ ఎం సురేష్ కుమార్ యాదవ్,కురుబ గంగప్ప, ఈరక్యాతరాయప్ప, బండెప్ప గారి తిప్పేస్వామి, కరెంట్ జగన్నాథ్, సప్లయర్ రఘు, కె. యం. ఈరన్న,దాసరి మంజునాథ్ ల ఆధ్వర్యంలో స్వామివారి మండల పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది.అయ్యప్ప స్వామి గురు స్వామి రామాంజనేయులు అయ్యప్ప మాలాధారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# నాడు ఓట్ల కోసం తప్పుడు హామీలు ఇచ్చారు...! నేడునోట్ల కోసం పాకు లాడుతున్నారు...!

## కరెంటు చార్జీల పెంపుపై... కన్నె ర్రచేసిన వైసీపీ శ్రేణులు.

## పేదలపై మోపిన భారాన్ని వెనక్కి తీసివేయాలి...!

ధర్మవరం డిసెంబర్ 26 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ ప్రజల నడ్డివిరిచే విధంగా కరెంటు చార్జీలు పెంచుతూ పేదవానికి పొట్ట కొడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే ప్రజల పక్షాన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో పోరాటాలు చేస్తుందని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వైయస్సార్ కార్యాలయం నుండి తమ పార్టీ శ్రేణులు రైతులతో కలిసి కాలేజీ కూడలి మీదగా స్థానిక విద్యుత్ కార్యాలయం కు వెళ్లి విద్యుత్ ఏడి నరసింహారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎన్నికల ముందు ఓట్ల కోసం తప్పుడు హామీలు ఇచ్చారని అందుకు నిదర్శనమే కరెంటు చార్జీల పెంపు అని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో రైతులను వినియోగదారులను మోసం చేస్తున్నారని చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒకటి ఒకటి చెప్పుకుంటూ పోతే తాను చేసిన మోసాలను నెరవేర్చని హామీలను మీ అందరికీ తెలియపరచవలసిన సమయం వస్తుందని కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలల కాలం మాత్రమే గడిచిందని ప్రజలకు మంచి చేస్తున్న నాయకుడిని మరిచి నెరవేర్చని తప్పుడు వాగ్దానాలకు పట్టం కట్టి న పాపం ప్రజలదని ఇప్పుడు చంద్రబాబు సూపర్ సిక్స్ మోసాల గురించి చెప్పే సమయం లేదని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసులు, రేగాటిపల్లి సురేష్ రెడ్డి, చందమూరు నారాయణరెడ్డి, మాస పల్లి సాయి, ఈ కార్యక్రమంలో రైతులు వైసిపి నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి పార్టీకి తీరనిలోటు

గుంతకల్లు, డిసెంబర్ 27 ప్రభాతవార్త


మన్మోహన్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

దేశ మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ పట్టణాధ్యక్షులు మహేంద్ర ఆధ్వర్యంలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి మల్లికార్జున, నాయకులు ఆలం నవాజ్ మాట్లాడుతూ దేశం గర్వించతగ్గ ఆర్థిక సంస్కరణలు తెచ్చిన ఘనత మన్మోహన్‌సింగ్‌కే దక్కుతుందన్నారు. పౌరసమాచార హక్కు చట్టం తేవడమే కాకుండా పేదరిక నిర్మూలన కోసం గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కోనియాడారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు నబీసూరల్, నాయకులు నరసన్న, తాయిదాస్, రామచంద్ర, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళ కనిపించడంలేదని పోలీసులకు ఫిర్యాదు

చిలమత్తూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త



చిలమత్తూరుకు చెందిన కనికామని అనే మహిళ కనిపించడంలేదని కుటుంబసభ్యులు ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ మునీర్ తెలిపారు. చిలమత్తూరులోని పోతులప్పగుడి వీధిలో నివాసం వుంటున్న కనికామని భర్త హనుమంతచారితో గొడవపడి ఇంటి నుండి వెళ్లిపోయిందన్నారు. ఆమె ఆచూకి తెలిసిన వారు 9440901877కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు.

కనికామని (ఫైల్‌ఫోటో)

# దొంగే దొంగ దొంగ అని అరిచినట్టుంది జగన్ వైఖరి..!

## - విద్యుత్ చార్జీల పెరుగుదలకు కారణమై ధర్నాలు చేయడం సిగ్గుచేటు

## - విలేఖరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శలు


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

ఉరవకొండ, డిసెంబర్ 27 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి వైఖరి దొంగే దొంగ దొంగ అని అరిచినట్టు ఉందని రాష్ట్ర ప్రజలపై విద్యుత్ భారం పడటానికి ఆయన విధానాలే కారణంకాగా నేడు చంద్రబాబు పెంచారని ఆరోపిస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపడ్డారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పార్టీ ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు, బెలుగుప్ప మండలాల కన్వీనర్లు ఎన్.విజయభాస్కర్, నూతేటి వెంకటేశ్వర్లు, మారెయ్య, మల్లి, పట్టణ అధ్యక్షులు మాదినేని రామాంజినేయులు, మండల కార్యదర్శి మోపిడి గోవిందు, సీనియర్ నాయకులు రేగటి నాగరాజు, దేవినేని పురుషోత్తం, వి.సుంకరత్నమ్మ, ప్యారం కేశవానంద, యర్రగుంట్ల వెంకటేష్, పి.రాజేష్, చాబాల ఎర్రిస్వామి తదితరులు మాట్లాడారు. 2022-23లో పీఆర్‌సీ 8,114 కోట్లు ప్రతిపాధించగా దాదాపు 6,000 కోట్లు వసూళుకు, 2023-24లో పీఆర్‌సీ 11,826 కోట్లు ప్రతిపాధించగా 9,000 కోట్లు వసూళుకు జగన్ ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. 2022-23, 2023-24 జగన్ పాలనలో డిస్కం సర్దుబాటు ప్రదిపాదనలు వారం రోజుల వ్యవధిలో దాదాపు 16,000 నుంచి 17,000 కోట్ల రూపాయలు ట్రూఆప్ చార్జీల భారం ప్రజలపై పడిందన్నారు. ఇంతచేసి తీరా అధికారం కోల్పోయాక కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై విద్యుత్ భారం మోపుతోందని అబద్దపు ప్రచారం చేస్తున్నారని ఆయన్ను ప్రజలు నమ్మే స్థితిలో లేరని దుయ్యబట్టారు. అనుమతులు లేకుండా వైఎస్సార్‌సీపీ ధర్నాలు, ర్యాలీలు చేస్తుంటే పోలీసులు చూస్తూ ఊరికే ఉండిపోయారని కేసులు పెట్టడటం లేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చివరికి నలుగురు కలిసి వినతిపత్రాలు ఇవ్వడానికి వెళ్లినా పోలీసులు కేసులు పెట్టి వేధించారని వాపోయారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు నెట్టం రాంబాబు, వేల్పుల శ్రీనివాసులు, యేళ్ళ తిమ్మప్ప, కాలువ మారెయ్య, శంకర సుదర్శన్, వరప్రసాద్, ఎం.రామాంజినేయులు, పి.నిరంజన్‌గౌడ్, ఖలంధర్, ఈడిగ వేణుగౌడ్, తాజుద్దీన్, రమేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# దేశం గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయింది

## -ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి

## -వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి

ఉరవకొండ, డిసెంబర్ 27 ప్రభాతవార్త


దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

దేశం గొప్ప ఆర్థిక వేత్తను కోల్పోయిందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ మన్మోహన్‌సింగ్ మరణం తనను తీవ్రంగా కలిచివేసిందని ఆయన తెలివితేటలు ఈ దేశాభివృద్ధి ఎంతో ఉపయోగపడేవన్నారు. ఆర్‌బీఐ గవర్నర్‌గా, ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా ఆయన దేశానికి చేసిన సేవలు అజరామరం అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీలు ఎం.నరసింహులు, ఎం.నారాయణరెడ్డి, నాయకులు సి.పి.వీరన్న, ఏ.సి.ఎర్రిస్వామి, ఎం.బసవరాజు, బైరెడ్డి రాజశేఖరరెడ్డి, మూలగిరిపల్లి ఓబన్న, ఎర్రిస్వామిరెడ్డి, ఈడిగ ప్రసాద్, వడ్డే ఆంజినేయులు, మారేష్, జోగి భీమా తదితరులు పాల్గొన్నారు.

# ఫెడరల్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్స

ధర్మవరం రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త


ఉచితకంటి చికిత్సలు నిర్వహిస్తున్న దృశ్యం

ధర్మవరం పట్టణంలోని ఫెడరల్ బ్యాంక్ ఆధ్వర్యంలో క్రిస్మస్ న్యూ ఇయర్ సందర్భంగా నేహా ఐ కేర్ క్లినిక్ (ఆప్తాల్) ప్రొప్రైటర్ ప్రవీణ్‌కుమార్ సహకారంతో ఉచిత వైద్య కంటి చికిత్స కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఫెడరల్ బ్యాంక్ మేనేజర్ ఆకురాతి ఓం సాయి వెంకట నరేంద్ర తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉచిత వైద్యం కంటే శిభిరాన్ని మా బ్యాంకులో నేహా ఐ కేర్ వారి సహకారంతో నిర్వహించడం ఈ ఉచిత వైద్య కంటి శిభిరాన్ని విశేష స్పందన రావడం ఫెడరల్ బ్యాంక్ తరపున మేము అదృష్టంగా భావిస్తున్నామన్నారు. మా బ్యాంక్ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో కొనసాగిస్తామని బ్యాంక్ మేనేజర్ ఆకురాతి ఓం సాయి వెంకట నరేంద్ర తెలిపారు.

# జనవరి 10 కల్లా ఎస్సీ కుల గణన తుది వివరాలు

పుట్టపర్తి (కల్చరల్), డిసెంబరు 27, ప్రభాతవార్త

జిల్లాలో ఎస్సీ కుల గణనపై జనవరి 10వ తేదీ వరకు సోషల్ ఆడిట్ నిర్వహించి తుదివివరాలు పొందుపరచడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ, ఎస్సి జనాభా, వారి వివరాలు పేరు, ఆధార్ నంబరు, పుట్టిన తేదీ, వయసు, ఉపకులం, మరుగుదొడ్డి సౌకర్యం, తాగునీటి సౌకర్యం, విద్యార్హత, వృత్తి, వ్యవసాయం, ఇతర వివరాల పై సోషల్ ఆడిట్ నిర్వహించనున్నారని ఆయన చెప్పారు. శుక్రవారం నుంచి గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శన తదుపరి డిసెంబర్ 31వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ జరుగుతోందని ఆయన అన్నారు. జనవరి 10న కులగణన తుది వివరాలు పొందు పరచడం జరుగుతోందని ఆయనచెప్పారు. డేటాపై అభ్యంతరాలను వీఆర్వో స్వీకరిస్తారని, వీటిని మూడు దశల్లో తనిఖీ చేస్తారన్నారు. పౌరుల నుంచి వచ్చిన అభ్యంతరాలను వీఆర్వోపరిశీలించి వివరాలను సంబందిత రెవిన్యూ అధికారికి నివేదిస్తారని ఆయన చెప్పారు. వీటిని పునఃపరిశీలించి తహసీల్దారుకు సిఫారసు చేస్తారని,తహసీల్దారు, వీఆర్వో నివేదికలోని వివరాలు పరిశీలించి, తుది ఆమోదం తెలిపి ఆ వివరాల్ని పోర్టల్లో పొందుపరుస్తారని తెలిపారు

# 29న ఎస్టియు కౌన్సిల్ సమావేశాలు

పుట్టపర్తి, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ఎస్టియు జిల్లా కౌన్సిల్ సమావేశాలు పుట్టపర్తి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బీడుపల్లిలో 29 .12. 2024 ఆదివారం ఉదయం 9 గంటలకి ప్రారంభమవుతాయని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరి ప్రసాద్ రెడ్డి ,చంద్రశేఖర్ తెలియజేశారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా పశ్చిమ రాయలసీమ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కత్తినరసింహారెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు సాయి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, ఉపాధ్యాయ వాణి కన్వీనర్,రాష్ట్ర,జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరవుతాని తెలియజేశారు. ఈ సమావేశాల్లో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు వాటికి పరిష్కార మార్గాలు విద్యారంగం సవాళ్ల మొదలైన విషయాలను చర్చించడం జరుగుతుందని, కావున ఈ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ఎస్టియు కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

09ATP27_09ATP27.qxd 27-12-2024 PM 10:54 Page 1



## జనవరి ఒకటి నుంచి ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పునః ప్రారంభం

కొత్తచెరువు డిసెంబర్ 27 ప్రభాతవార్త



కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమల పై ఎంఈఓ లతో సమావేశం నిర్వహించిన విద్యాశాఖ అధికారులు

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు నూతన సంవత్సరంలో జనవరి ఒకటో తేదీ నుంచి జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయుచున్నారని డిఐఈఓ రఘునాథరెడ్డి తెలిపారు స్థానిక జిల్లా పరిషత్ బాలల ఉన్నత పాఠశాలలో శుక్రవారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం అమలు పై తీరు పై చర్చించుట కు మండల విద్యాశాఖ అధికారుల 2 తో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంకు విద్యాశాఖ అధికారులు అసిస్టెంట్ డైరెక్టర్ సర్వీసెస్ నాగరాజు, జిల్లాఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ లాజర్, సూపరిడెంట్ పురుషోత్తం ప్రసాద్, పాల్గొన్నారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్ హైస్కూల్ హెచ్ఎంకి ఉదయం విద్యార్థులు హాజరు. గైర్హాజరును శాతంను పంపడం జరగాలన్నారు. మధ్యాహ్న భోజనంను ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు దగ్గరగాఉన్న హైస్కూల్‌లోనే ఇప్పుడు ఉన్న ఏజెన్సీల తోనే మధ్యాహ్న భోజనంలో వండిన ఆహారంను కళాశాలకు తీసుకువెళ్లి విద్యార్థులకు వడ్డించాలి మధ్యాహ్నభోజనం అమలులో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ముందస్తుజాగ్రత్తలు తీసుకోవాలి ఎంఈఓలకు అధికారులు పలుసూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది విద్యార్థులకు నాణ్యమైన భోజనంపెట్టేలా చూడాలని ఎంఈఓలకు ఆదేశించారు దూరప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఈపథకం చాలా మేలుజరుగుతుంది. ఈ పథకం అమలు కావడం వల్ల కళాశాలలో విద్యార్థులు హాజరు, ఉత్తీర్ణత శాతం పెరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు పాల్గొన్నారు.

## శ్రీరామ్ ఫైనాన్స్‌ను సందర్శించిన 10వ తరగతి విద్యార్థులు

-బ్యాంకింగ్, ఫైనాన్స్ సేవలపై విద్యార్థులకు అవగాహన

ఉరవకొండ, డిసెంబర్ 27 ప్రభాతవార్త



శ్రీరామ్ ఫైనాన్స్‌ను సందర్శించిన విద్యార్థులు

పట్టణంలోని శ్రీరామ్ ఫైనాన్స్‌ను శుక్రవారం విడపనకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులు సందర్శించారు. పాఠశాలలో పీఎం శ్రీ కింద రెండు వృత్తి విద్యా కోర్సులను ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఎస్ఎస్ఏ ప్రారంభించగా బీఎఫ్ఎస్ఐ (బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్) చదువుతున్న విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్రమంలో భాగంగా బ్యాంకింగ్, ఫైనాన్స్ గూర్చి అవగాహన పెంచుకోవడంలో భాగంగా శ్రీరామ్ ఫైనాన్స్‌ను సందర్శించారు. ఫైనాన్స్ ద్వారా ఆర్థికపరమైన లోన్లు ప్రజలకు అందుబాటులో ఉన్నాయో వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కె.సురేష్‌బాబు, వృత్తి విద్యా ఉపాధ్యాయుడు ఎ.సంజయ్‌బాబు, ఉపాధ్యాయులు శ్రీకంఠం, రామక్రిష్ణ, శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచి మేనేజర్ రమేష్, అకౌంటెంట్ ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీజినల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

-ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్

ఉరవకొండ, డిసెంబర్ 27 ప్రభాతవార్త



డ్రైనేజీలను శుభ్రం చేయిస్తున్న పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్

పట్టణంలో సీజినల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యం మెరుగుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం జరిగిందని మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ అన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలోని 10వ వార్డు, పాత నవత ట్రాన్స్‌పోర్టు కార్యాలయం, మూగబసవన్నకట్ట తదితర ప్రాంతాల్లో దగ్గరుండి పారిశుద్ధ్య కార్మికులతో మురుగునీటి కాలువలను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. రోడ్లపై పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని, పిచ్చి మొక్కలను శుభ్రం చేయించారు. ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## దివంగత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ సేవలు అజరామరం

-చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

ఉరవకొండ, డిసెంబర్ 27 ప్రభాతవార్త




దివంగత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ దేశానికి చేసిన సేవలు అజరామరమని ఆయన లేనిలోటు దేశానికి, కాంగ్రెస్ పార్టీకు తీరనిదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బ్యాళ్ళ శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి సోనియా శీనా, మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బాస్, పట్టణ అధ్యక్షులు తలారి సుధాకర్, యువజన విభాగం నాయకులు సోహేల్ అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం వారు డాక్టర్ మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మన్మోహన్‌సింగ్ గొప్ప ఆర్థికవేత్తని ఎన్నో క్లిష్టపరిస్థితుల నుండి దేశాన్ని గట్టెక్కించారని ఆయన భౌతికంగా దూరమైనా ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓబులేసు, వెంకటరెడ్డి, గణేష్‌రెడ్డి, చీకలగుర్కి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క కుటుంబానికి సొంతిళ్లు..

శెట్టూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త



మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ టిఆర్ తిప్పేస్వామి

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు.. మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ టిఆర్ తిప్పేస్వామి మాట్లాడుతూ..శెట్టూరు మండల ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కొత్త ఇళ్ల నిర్మాణం కొరకు సొంత గృహము లేని ప్రతి ఒక్క కుటుంబం మీ యొక్క నూతన గృహ నిర్మాణము కొరకు ప్రభుత్వాల సహకారంతో పిఎంఎవై(యు) స్కీం ద్వారా ఈ నెల 31లోపు మీ గ్రామ/మున్సిపాలిటీ వార్డు పరిధిలోని సచివాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ (లేక) వార్డు అమినిటీ సెక్రెటరీని కలిసి మీ వివరాలను అందించి నూతన గృహ నిర్మాణమునకు నమోదు చేసుకోవాల్సిందిగా, మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ టిఆర్ తిప్పేస్వామి తెలియజేశారు.

## సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

-11వ వార్డులో రూ.5 లక్షల వ్యయంతో నూతన రోడ్డు

ఉరవకొండ, డిసెంబర్ 27 ప్రభాతవార్త



11వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

పట్టణంలోని 11వ వార్డులో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు 5 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన నూతన సిమెంటు రోడ్డు నిర్మాణానికి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మౌలిక వసుతుల మెరుగుపడుతున్నాయన్నారు. పట్టణంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవతో 1.9 కోట్ల రూపాయల వ్యయంలో సిమెంటు రోడ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వేల్పుల శ్రీనివాసులు, శంకర సుదర్శన్, సద్దా నారాయణ, ప్రవీణ్ కుమార్, నిమ్మల ప్రసాద్, ఉల్లిగడ్డ యూనస్, కాంట్రాక్టర్ ముష్టూరు బాషా తదితరులు పాల్గొన్నారు.

## భూమి రికార్డులను సరిచేసుకోవడానికి ఇది బృహత్తర అవకాశం

-రాకెట్ల రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా

ఉరవకొండ, డిసెంబర్ 27 ప్రభాతవార్త



రాకెట్లలో జరిగిన రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా



హాజరైన ప్రజలు

భూమి సమస్యలను పరిష్కరించుకొని రికార్డులను సరిచేసుకోవడానికి ప్రభుత్వం బృహత్తర అవకాశాన్ని కల్పించిందని దీన్ని అందరూ వినియోగించుకోవాలని తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా పిలుపునిచ్చారు. మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా మాట్లాడుతూ సదస్సుల్లో వచ్చే అన్ని పిటీషన్లు ఆర్‌టీజీఎస్ గ్రీవెన్స్ పోర్టల్లో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన విండోలో నమోదు చేస్తారన్నారు. 1బీ రిజిస్టర్, 22 (ఏ) జాబితాలను అందుబాటులో ఉంచడం జరిగిందని 2019కి ముందు భూమి రికార్డులు ఎలా ఉన్నాయి, ఇప్పుడెలా ఉన్నాయో పరిశీలించడం జరుగుతోందన్నారు. భూమి కొలతల్లో తేడాలు, సర్వే నంబర్లలో మార్పులు, వారసత్వం పేర్ల నమోదు, సరిహద్దు సమస్య, భూ విస్తీర్ణంలో తేడాలు, రీసర్వే రికార్డుల్లో నమోదైన తప్పులు, కబ్జాలతో కోల్పోయిన భూములు, అసైన్డ్, చుక్కల భూముల పరాధీనం వంటి వాటిపై వినతులు అందిస్తే పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. కాగా వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజల నుండి అధికారులకు 53 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రత్నాకర్‌బాబు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, దేవాదాయశాఖ మండల ఇంచార్జ్ విజయ్‌కుమార్, వీఆర్‌ఓ క్రిష్ణకీర్తి, టీడీపీ నాయకులు సిసింద్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గవిమఠం 7వ పీఠాధిపతి 33వ పుణ్యారాధన

-భక్తిశ్రద్ధలతో గణపతిపూజ, రుద్రాభిషేకాలు

-భక్తులకు ఆధ్యాత్మిక సందేశాలిచ్చిన స్వామీజీలు

ఉరవకొండ, డిసెంబర్ 27 ప్రభాతవార్త



మఠం 7వ పీఠాధిపతి కర్బ కరిబసవస్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం




ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమంలో మాట్లాడుతున్న సహాయ కమీషనర్ కె.రాణి.

ఉరవకొండ పట్టణంలోని ప్రసిద్ధ గవిమఠ సంస్థానం 7వ పీఠాధిపతి జగద్గురు కర్బ కరిబసవ రాజేంద్ర మహాస్వాములవారి 33వ పుణ్యారాధన కార్యక్రమాలు స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం మార్గశిర ద్వాదశి శుక్రవారం స్థానిక మఠంలో ఘనంగా జరిగాయి. 8వ పీఠాధిపతి యాదవగిరి శూన్య సింహాసనాధీశ్వర జగద్గురు చెన్నబసవ రాజేంద్రమహాస్వామి వారి ఆదేశాల మేరకు జరిగిన పూజా కార్యక్రమాల్లో మఠం ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవ రాజేంద్ర మహాస్వామి, ఆదోని చౌకీమఠం కళ్యాణస్వామి, సహాయ కమీషనర్ కె.రాణి పాల్గొన్నారు. సుప్రభాతసేవతో ఆరాధనోత్సవాలు ప్రారంభంకాగా భక్తిశ్రద్ధలతో గణపతిపూజ, రుద్రాభిషేకాలు కొనసాగాయి. పూజల అనంతరం భక్తులకు స్వామీజీల దివ్య ఆధ్యాత్మిక సందేశం, మధ్యాన్నం మహాగణారాధన (అన్నదానం) కార్యక్రమాలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో మఠం ఏజెంట్ పి.రాజన్నగౌడ్, అర్చకులు విరుపాక్షి, దేవాదాయశాఖ సహాయ కమీషనర్ కార్యాలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలను క్రమబద్ధీకరించి పదవీ విరమణ వయసు 62కు పెంచండి

-కడప ఆర్జేడీ డాక్టర్ డేవిడ్ కుమార్‌స్వామికు ఒప్పంద అధ్యాపకుల వినతి

ఉరవకొండ, డిసెంబర్ 27 ప్రభాతవార్త



కడప రీజినల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ డేవిడ్ కుమార్‌స్వామికు వినతిపత్రం అందిస్తున్న ఒప్పంద అధ్యాపకులు

కళాశాలలలో పనిచేస్తున్న తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించి పదవీ విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచాలని ఉన్నత విద్య విభాగం కడప రీజినల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ డేవిడ్ కుమార్‌స్వామికు కళాశాల ఒప్పంద అధ్యాపకులు విన్నవించారు. కళాశాలలో అకడమిక్ ఆడిట్ నిమిత్తం శుక్రవారం ఆర్జేడీ కళాశాలకు రాగా ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసిన ఒప్పంద అధ్యాపకులు వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రిన్సిపాల్ డాక్టక్ జి.రామకృష్ణ సమక్షంలో వినతిపత్రం అందజేశారు. తమకు ఒకరోజు బ్రేక్ లేకుండా 12 నెలలు వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒప్పంద అధ్యాపకులు ఎం.పరమేష్, డాక్టర్ పి.రమేష్‌బాబు, నీలి వెంకటేశులు, రాఘవేంద్ర తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు పెండింగ్ ఫీజుల ను తక్షణమే చెల్లించాలి...ఏఐఎస్ఎఫ్

వర్షంలో సైతం ఆగని విద్యార్థుల ధర్నా

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:



రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు.

విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన బకాయిలు తక్షనమే ప్రభుత్వం విడుదల చేయాలని శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు వర్షాన్ని సైతాన్ని లెక్కచేయకుండా విద్యార్థులు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భిక్షాటణ చేస్తూ వినూత్నంగా నిరసన చేశారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతరాయుడు, కుళ్ళాయిస్వామిలు మాట్లాడుతూ డిగ్రీ, ఇంజనీరింగ్, పిజి విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న పీజ్‌రియంబర్స్ మెంట్, వసతి దీవెన డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పీజ్ రియంబర్స్ మెంట్ రూ.2,100కోట్లు, వసతి దీవెన రూ.1,480కోట్లు విడుదల చేయాలన్నారు. యువగలం పాదయాత్రలో ఇచ్చిన హామీ జిఓ నెంబర్ 77ను రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి డబ్బులు విద్యా సంస్థలకు రాలేదని, విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేదిస్తున్న కళాశాల యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, పిజి ప్రతి సంవత్సరం విద్యార్థులకు సంబంధించి నాలుగు క్వార్టర్ల రూపంలో గతంలో డబ్బు జమా అయ్యేవని, గత సంవత్సరం విద్యార్థులకు కేవలం ఒకక్వార్టర్ మాత్రమే విడుదల అయి మిగిలిన మూడు క్వార్టర్లు విడుదల కాలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి పీజ్ రియంబర్‌మెంట్, వసతి దీవెన డబ్బు లు విడుదలకాక విద్యార్థులకు కోర్సులు అయిపోయినప్పటికి సర్టిఫికెట్లు ఇవ్వకుండా కళాశాల యాజమాన్యం మీరు ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులకు తెలియజేస్తున్నారు. అదే విధంగా ప్రతిపక్షంలో ఉన్న సమయంలో యువగలం పాదయాత్రలో మేము అధికారంలోకి వస్తే జీఓనెంబర్ 77రద్దు చేస్తామని పీజీ విద్యార్థులకు పీజు రియంబర్స్‌మెంట్ వర్థింప చేస్తామని హామీ ఇచ్చిన నారా లోకేష్ అధికారం లోకి వచ్చి ఆరు నెలలు పైబడినా ఇంతవరకు జీఓనెంబర్ 77పై మాట్లాడటం లేదని మండిపడ్డారు. అదే విధంగా డిగ్రీ, పీజి కళాశాల యాజమాన్యాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం నుండి పీజురియంబర్స్‌మెంట్‌కు, వసతి దీవెనకు అర్హులైన ప్రతిఒక్క విద్యార్థికి పరీక్షలు రాసేందుకు అనుమతించాలన్నారు. లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ వెంకట్‌నాయక్, వంశీ, మంజునాథ్, నియోజకవర్గ అధ్యక్షులు శశికుమార్, నాయకుల సచిన్, కార్తీక్, రాజు, మాంతేష్, శశి, యశ్వత్, ఏసు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు నాగరాజు కుటుంబానికి న్యాయం చేయకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం

- కంపెనీ మేనేజర్‌కు సిపిఎం హెచ్చరిక

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:



విలేఖర్లతో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు.

రాయదుర్గం మండలంలోని రాయంపల్లి గ్రామం వద్ద ఉన్న సిద్దేశ్వర స్టీల్ ఫ్యాక్టరీలో గత ఐదు నెలల క్రితం సెక్యూరిటీ గార్డ్ మరణానికి కొడుకుతో ఫ్యాక్టరీ యాజమాన్యం కాళీ పేపర్లో సంతకాలు తీసుకున్నట్లు సీపీఐ తాలూకా కార్యవర్గ సభ్యుడు కొట్రేష్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యలయంలో ఆయన విలేఖరన్ల సమావేశంలో మాట్లాడుతూ గత ఐదు నెలల క్రితం సిద్దేశ్వర స్టీల్ ఫ్యాక్టరీ విధులు నిర్వహిస్తూ భూపసముద్రం గ్రామానికి చెందిన నాగరాజు అనే సెక్యూరిటీ గార్డు ఫ్యాక్టరీలోనే మరణించడం జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంటి దగ్గరికి వెళ్ళి సిద్దేశ్వర ఫ్యాక్టరీ మేనేజర్ అన్ని రకాలుగా ఆదుకుంటామని, చెబుతూ మరణానికి సంబంధించి రేపటి రోజున ఫ్యాక్టరీకి ఎటువంటి ఇబ్బందులు రాకుండా వారికి అనుకూలంగా సెక్యూరిటీ గార్డు కొడుకుతో కాళీ పేపర్లో సంతకాలు తీసుకుని వారి పనులు నిర్వహించుకున్నరాన్నరు. అనంతరం గత ఐదు నెలలుగా కాలయాపన చేసి రూ.15,000 ఒక సారి సెక్యూరిటీ గార్డు ఏజెన్సీ తరపున 25వేలు చొప్పున అందించారన్నా రు కానీ సెక్యూరిటీ గార్డు ఆరోజు రాత్రి విధులు వవిర్వహిస్తున్న సందర్భంలో లైట్ వేయడానికి వెళ్ళిన అతను విద్యుత్ షాకుతో మరణించాడా తేదా సహజ మరణమా అనే ఆరోపణలు అక్కడ వినిపిస్తున్న సందర్బాలు ఉన్నాయన్నారు. ఫ్యాక్టరీ లోపల చనిపోయిన వ్యక్తిని బయట సెక్యూరిటీ రూంలోకి తెచ్చి పెట్టారనికూడా స్థానిక ఉద్యోగుల ద్వార ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయన్నారు. అదేవిధంగా ఈ కంపెనీ ఎండీ ఆ కుటుంబానికి రూ.5,00,000 లక్షలు నష్టపరిహారాన్ని అందజేయమని కంపెనీ మేనేజర్‌కి చెప్పిన ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయన్నారు. ఈ స్థానిక మేనేజర్ ఇంత డబ్బులు ఇవ్వమని ఎండీ చెప్పాడని నస్థానిక ఫ్యాక్టరీ ఉద్యోగులతో చర్చించడం కూడా జరిగిందని కానీ ఇప్పుడు ఇవన్నీ ఏంటి అని అడిగితే ఎంపెనీ మేనేజర్ మాట దాట వేస్తున్నారన్నారు. మీ సిద్దేశ్వర ఫ్యాక్టరీ ఎండి నెంబర్ ఇవ్వండి అని అడిగిన నిర్లక్ష్యపు సమాధానాలు చెబుతున్నారన్నారు. ఇప్పటికే ఆ కుటుంబ పెద్దను పోగొట్టుకున్న ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ తీవ్ర దుర్బర పరిస్థితిని అనుభవిస్తున్నారన్నారు. ఆ కుటుంబానికి న్యాయం చేయాల్సింది పోయి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు సెక్యూరిటీ గార్డు కుటుంబానికి వెంటనే న్యాయం చేయకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం తాలూకా కార్యదర్శి తిపేస్వామి, సెక్యూరిటీ కుమారుడు తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాపై చర్యలు తీసుకోవాలి

ఈనెల 30వ తేదీన జిల్లా వ్యాప్తంగా నిరసనలు సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు న్యాయవాది సంజీవప్ప

కళ్యాణదుర్గం, డిసెంబర్ 27 ప్రభాతవార్త



సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సంజీవ

ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ ను కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానించడం దురదృష్టకరమని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు, న్యాయవాది సంజీవప్ప ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన నిరసనలు వ్యక్తం చేయాలని పార్టీ ఆదేశించిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా నియోజకవర్గ కేంద్రాలలో నిరసనలు ధర్నాలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచమంతా డాక్టర్ అంబేద్కర్ ను ప్రశంసిస్తుంటే భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ను భారతీయ జనతా పార్టీకి చెందిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా విమర్శించడం దారుణమని, ఈ సంఘటనను ప్రతి ఒక్కరూ ఖండించాలని పేర్కొన్నారు

## ఎస్సీ, ఎస్టీ సమస్యలను పరిష్కరించండి

- రాష్ట్ర జేఏసి అధ్యక్షులు సాకే హరి

బెలుగుప్ప, డిసెంబర్ 27 ప్రభాతవార్త



తహశీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

బెలుగుప్ప మండల కేంద్రంలో తహశీల్దారు కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ జేఏసి అధ్యక్షులు సాకే హరి ఎస్సీ, ఎస్టీల సమస్యలపై తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పత్రికా విలేకర్లతో మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీల భూములు, స్థలాలకు చెందిన సమస్యలు ఎన్నోసార్లు అర్జీలు ఇచ్చినా సమస్యలు పరిష్కారం కావడం లేదని, వెంటనే స్థలాలు, భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరారు. అందులో భాగంగా ఎస్సీ, ఎస్టీలకు చెందిన భూములు ఆన్‌లైన్‌లో ఇతరులకు చెందిన వారి పేర్లు నమోదయ్యాయని, ఆ భూములు సాగు చేయడానికి వెళ్తే అడ్డుపడి దాడులు సైతం చేస్తున్నారని తెలిపారు. అనంతరం కొన్ని గ్రామాల్లో స్మశాన వాటికలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, వాటిని వెంటనే పరిష్కరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దొన్నతిమ్మ, గంగన్న, ఎ రిస్వామి, దుర్గేష్, రుద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## శుభ కార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ, బండి క్రిష్టప్ప



నూతన గృహప్రవేశంకు హాజరైన ఎమ్మెల్యే కాలవ, అధ్యక్షులు బండి.

డి.హిరేహాళ్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:

రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులతో కలిసి రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప, ఉపాధ్యక్షులు మలకన్న, సభ్యులు, మిత్రులతో కలిసి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం నూతన గృహ ప్రవేశ పూజ



నూతన దంపతులతో వాల్మీకీ సంఘం అధ్యక్షులు బండి

కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. కామయ్య వారి నాగేంద్ర, శశికళ దంపతుల ఆహ్వానం మేరకు శుక్రవారం రాయదుర్గం పట్టణంలోని పై తోటలో ఆవరి స్వగృహంలో జరిగిన వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులు ఎన్.సతీష్బాబు, లావణ్యలను దీవించారు. ఈ నేపథ్యంలో ముందుగా నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలిపి మీ వివాహ జీవవితం సుఖసంతోషాలతో ఆనందంగా సాగాలని వారు నూతన దంపతులకు సూచించారు. అనంతరం పసుపులేటి నాగరాజు దంపతుల ఆహ్వానం మేరకు రాయదుర్గం పట్టణం లక్ష్మీబజార్‌లోని నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని పూజలు అనంతరం దంపతులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో వారి వెంట వాల్మీకి సంక్షేమ మీడియా సలహాదారులు రాయుడు, సభ్యులు అజయ్ టైలర్ రఘు, పైతోట ముత్తప్ప, శ్రీరాములు, మిత్రులు న్యాయావాదులు జి.లోకానంద, సూర్యజాన్సన్, గాజుల భీమరాజుల, పూజారి శివ, జగదీష్, ఘని తదితరులు పాల్గొన్నారు.

## నూతన నీటి శుద్ధి ఆర్ ఓ ప్లాంట్ ప్రారంభం



శుద్ధి జలం యంత్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ గంగమ్మ

డి.హిరేహాళ్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:

రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు సహయ సహకారాలతో మడేనహళ్ళి గ్రామంలో నూతన తాగునీటి శుద్ధి ఆర్ ఓ ప్లాంటును సర్పంచు గంగమ్మ ప్రారంభించారు. శుక్రవారం డి.హిరేహాళ్ మండలం మడేనహళ్ళి గ్రామంలో సర్పంచ్ తెదేపా మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, మాజీ సర్పంచ్ హనుమంతప్ప, ఎంపీడీవో దాస్ నాయక్



శుద్ధి జలం సరఫరా చేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

లతో కలిసి తాగునీటి శుద్ధి ఆరో ప్లాంటును ప్రారంభించి నీటిని సరఫరా చేశారు. గ్రామంలో తాగు నీరు కల్యుషం అవుతుండడంతో గ్రామ ప్రజలు తరచూ పలు వ్యాధుల బారిన పడుతుండడంతో తెదేపా కన్వీనర్ మాజీ సర్పంచితోకలిసి ఎమ్మెల్యే కాలవదృష్టికి తీసుకువెళ్ళడంతో ఆయన స్పందించారు. వెంటనే ప్రజలకు శుద్ధిజలం సరఫరాచేయాలని అందుకు అవసరమైన రూ.3.50 లక్షలు తన సొంత నిధులు సమకూర్చి వెంటనే సమస్యను పరిష్కరించాలని కన్వీనర్, మాజీ సర్పంచ్ లకు ఎమ్మెల్యే సూచించడంతో వారు శుద్ధి జల ఆర్ ఓ ప్లాంటు ను సకాలంలో నిర్మించి ప్రజలకు తాగేందుకు శుద్ధి జలం సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దాస్ నాయక్, విస్తరణ అధికారి యోగానంద, ఆర్డబ్ల్యూఎస్ ధనుంజయ, డిప్యూటీ తాసీల్దార్ బసవకుమార్, సర్వేయర్ రవితేజ, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, ఆ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

